www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 23 డిసెంబర్ 2025

5

తూర్పుగోదావరి

జాతీయ స్థాయి పోటీలకు ఊనగట్ల విద్యార్థి

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోని ఊనగట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థిని పంతకాని లాస్య జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైందని హెచ్ఎం ఎన్వి.రమణ తెలిపారు. ఈ నెల 16 నుంచి 18 వరకూ రాష్ట్ర స్థాయి పోటీలకు లాస్యతో పాటు కంచర్ల హనీ పాల్గొన్నారని తెలిపారు. ఈ పోటీల్లో విశేష ప్రతిభ చూపడంతో లాస్యను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారని తెలిపారు. కడపలో జరిగే జాతి స్థాయి వాలీబాల్ పోటీల్లో ఆమె పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వారికి శిక్షణనిచ్చిన వ్యాయామోపాధ్యాయులు కొయ్య గంగాధరరావు, విద్యార్థినిని పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నందిగం శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షులు బొల్లిన శివనాగేంద్ర, ఎస్ఎంసి చైర్మన్ కామన శివ, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

ఉపాధికి మంగళం

- ఎన్జిఇఆర్ఎ ఇక నుంచి విబిజి రామ్ జీ
- కేంద్రం విధానాలతో నిబంధనలకు తూట్లు
- జాబ్ కార్డు స్థానంలో గ్రామీణ్ రోజ్‌గార్ గ్యారెంటీ కార్డు
- పనుల కేటాయింపుపై పలు అనుమానాలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం మార్పులు చేసింది. ఇప్పటి వరకు కొనసాగుతున్న మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్ (విబిజి రామ్ జీ)గా పేరు మార్చింది. కొత్త నిబంధనలతో జిల్లాలో ఉపాధి పనులపై ప్రభావం పడనుంది. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు పనులు కల్పించే లక్ష్యంతో ఉపాధి హామీ చట్టం వామపక్షాల పోరాటాల ఫలితంగా 2005లో యుపిఎ-1 సర్కారు మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చింది. కూలీల హాజరు అనుసంధించి వచ్చిన మెటీరియల్ కాంపోనెంట్‌తో గ్రామాల్లో సీసీ రహదారులు, సచివాలయ భవనాలు, హెల్త్ క్లినిక్‌లు, అంగన్‌వాడీ భవనాలు వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. ప్రస్తుతం ఈ పథకం పేరుతో పాటు నిబంధనలు మార్పుతో అమలుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఉపాధి హామీ చట్టానికి సంబంధించి ఇప్పటి వరకు 90 శాతం నిధులను కేంద్ర ప్రభుత్వమే రాష్ట్రాలకు కేటాయించేది. నూతనంగా విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం 60 శాతం నిధులు కేంద్రం, 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించాల్సి ఉంది. వికసిత భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్) పథకంలో అనేక మార్పులు చేశారు. ఉపాధి మెటీరియల్ కాంపోనెంట్ నిధుల్లో కేంద్రం వాటాను 60 శాతానికి కుదించడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. దీంతో నిధుల లేమితో పనులు ఆవిరయ్యే పరిస్థితి నెలకొంది. ఇకపై కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం వాటాతో పనులు చేసుకోవాలని తెలిపింది. గతంలో కూలీలకు పనిదినాలు 100 ఉండగా తాజాగా 125 రోజులకు పెంచారు. ఏడాదిలో 60 రోజులు విరామం (వ్యవసాయ సీజన్‌లో) ఇస్తారు. గతంలో మంజూరు చేసిన జాబ్ కార్డు బదులుగా గ్రామీణ్ రోజ్‌గార్ గ్యారెంటీ కార్డు ఇవ్వనున్నారు. కార్డు కాలపరిమితి మూడేళ్లు మాత్రమే. ప్రత్యేక వర్గాలకు స్పెషల్ కార్డులు మంజూరు చేస్తారు. ప్లానింగ్ విధానంలో మార్పులలో భాగంగా రాష్ట్రాలకు లేబర్ బడ్జెట్ ఉండదు. కేంద్రం నుంచే నిధులు నిర్దేశిస్తారు. కర్వు డిమాండ్ పెరిగితే అదనపు ఖర్చును రాష్ట్రాలే భరించాలని నూతన మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. పనులు ఎంపికలో మార్పులలో భాగంగా వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక, పీఎం ఘటీ శక్తితో అనుసంధానం, నీటి భద్రత, గ్రామీణ మౌలిక సదుపాయాలు, ఉపాధి, వాతావరణ చర్యలపై దృష్టి సారిస్తారు. ఉపాధి హామీ పథకం నిర్వహణలో ఏదైనా లోపాలు జరిగినా, అక్రమాలు జరిగినా గతంలో రూ.వెయ్యి జరిమానా విధించేవారు. ఇప్పుడు దాన్ని రూ.10 వేలకు పెంచారు. పనిరోజులు పెరిగినా రాష్ట్రాలపై ఆర్థిక భారం పడనుంది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో పనుల కేటాయింపులు తగ్గే అవకాశాలున్నాయని చెబుతున్నారు.

జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించి తూర్పు గోదావరి జిల్లా 18 మండలాల పరిధి 300 పంచాయతీల్లో 1.42 లక్షల జాబ్ కార్డులు ఉన్నాయి. యాక్టివ్ కార్డులు 1.17 లక్షలు. అందులో వేతనాలు పొందే అవకాశం ఉన్న వారు 2.16 లక్షల మంది ఉన్నారు. ఉపాధి పొందే వారి సంఖ్య 1.65 లక్షలుగా కాగా ఈ ఏడాది ఇప్పటి వరకూ 30.46 లక్షల పనిది నాలు కల్పించారు. రోజు వారీ జీతం ఒక్కో కూలికి రూ. 275.70, గరిష్ట వేతనం రూ.307. ఒక్కో ఇంటికి కనీసం 38.23 పనిదినాలు చూపు తున్నట్టు చెబుతున్నారు. 2025-26లో 34 లక్షల మందికి పనికల్పించాలని లక్ష్యంగా తీసుకున్నారు. ప్రస్తుతం పల్లెపండుగ పేరుతో గ్రామాల్లో ఉపాధి పథకంలో పనులు జరుగుతున్నాయి. మొత్తం జిల్లాలో రూ.83.89 కోట్లు పని చేయగా..జూలై 21 వరకూ రూ.75.75 కోట్లు చెల్లించారు.రూ.8.14 కోట్లు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. మూడు నెలలుగా బిల్లులు బకాయిలున్నాయి. వ్యవసాయ అనుబంధ పనులతో పాటు కందకాలు, పంట సంజీవిని కుంటలు, ఇంకుడు కుంటలు, చెరువుల్లో పూడికతీత, ఫీల్డ్ ఛానల్స్, వ్యక్తిగత కంపోస్ట్ పిట్స్, హార్టీకల్చర్, హౌసింగ్‌లో గ్రామాల్లో సీసీ రహదారులతో పాటు ఇతర అభివద్ధి పనులు నిర్వహిస్తున్నారు. కొత్త నిబంధనల ప్రకారం ఈ పనులు కేటాయింపు ఎలా అనే సందేహాలు అందరిలోనూ ఉత్పన్నం అవుతున్నాయి.

యుటిఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షునిగా ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శిగా షరీఫ్

ప్రసాదరావు, అధ్యక్షుడు

షరీఫ్, ప్రధాన కార్యదర్శి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. తాళ్లపూడి మండలం బల్లిపాడులో యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం ఆదివారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షులుగా వివి.రమణ, అధ్యక్షునిగా ఎవివిఎస్ఎన్ఆర్ ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శిగా ఎ.షరీఫ్ ఎన్నికయ్యారు. సహాధ్యక్షులుగా జె.రూపన్‌రావు, ఎం.విజయగౌరి, కోశాధికారిగా బి.శ్రీనివాసమూర్తి ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా ఈ.శ్రీమణి, కె.రమేష్‌బాబు, వివి.నరసారెడ్డి, సిహెచ్.దయానిధి, కె.నాగభూషణం, సిహెచ్ఎస్ మనోహర్‌కుమార్, డి.మనోజ్‌కుమార్, కె.శ్రీనివాస్, సిహెచ్.శ్రీనివాసరావు, ఎం.నరేష్, సీతాదేవి, సురేంద్రకుమార్, ఎన్.భవాని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఎం.శ్రీనివాస్, సభ్యులుగా ఎం.రవి, డి.సత్యనారాయణ, జి.సత్యనారాయణ, సిహెచ్.కరుణకుమారిను ఎన్నుకున్నారు. అలాగే స్టేట్ కౌన్సిలర్‌గా పి.జయకర్, ఇవిఎస్ఎస్ఆర్.ప్రసాదరావు, ఎ.షరీఫ్, ఎస్.అనిత, వై.వెంకన్న, పి.వెంకటరాముడు, జివి.శివబాబు,ఐడికెడి.రాజేశ్వరి, గోపాలకృష్ణారెడ్డి ఎన్నికయ్యారు.

కానిస్టేబుళ్ల శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

స్టయిఫెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల(ఎస్‌సిటిపిసి) శిక్షణ సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఎస్‌పి డి.నరసింహకిశోర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్‌పికి 4వ బెటాలియన్ కమాండెంట్ పి.సత్తిబాబు, ఇతర పోలీసు అధికారులు స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి9నెలల శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శిక్షణకు ఎంపికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. శిక్షణా కాలాన్ని చిత్తశుద్ధితో, క్రమశిక్షణతో పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ హెల్పింగ్ నేచర్‌ను అలవర్చుకోవాలన్నారు. పోలీస్ శాఖలో వచ్చే 30 ఏళ్ల పాటు రాష్ట్రానికి సేవ చేయాల్సి ఉంటుందన్నారు. ఎటువంటి నెగిటివ్ థింకింగ్ లేకుండా క్రమశిక్షణతో శిక్షణను పూర్తు చేసుకోవాలన్నారు. దుర అలవాట్ల జోలికి పోవొద్దన్నారు. సమాజంలో ఉన్న కష్టాలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని, వాటి పట్ల మానవత్వంతో స్పందించి సహాయం చేయాలని సూచించారు. నక్సలిజాన్ని పూర్తిగా రూపుమాపడంలో ఎపిఎస్‌పి పాత్ర కీలకం అన్నారు. పోలీస్ శాఖలోని వివిధ విభాగాల గురించి, శాఖల్లోని తన అనుభవాలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. కమాండెంట్ సత్తిబాబు మాట్లాడుతూ శిక్షణ అనేది కేవలం శారీరకంగా కాకుండా మానసికంగా, నైతికంగా బాధ్యతాయుతమైన పోలీస్ సిబ్బందిని తయారు చేసే ప్రక్రియ అన్నారు. శిక్షణార్థులకు శిక్షణా కేంద్రంలో సురక్షితమైన, క్రమబద్ధమైన, ప్రేరణాత్మక వాతా వరణం కల్పించామన్నారు. శిక్షణ అనంతరం పరీక్షల్లో 50శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారికి మాత్రమే పోలీస్ కానిస్టేబుల్‌గా అపాయింట్ మెంట్ ఆర్డర్ ఇస్తామన్నారు. శిక్షణ నిమిత్తం 141 మంది వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి ఎల్.చెంచిరెడ్డి, ట్రైనింగ్ అడిషనల్ కమాండెంట్ వివివి.సత్యనారాయణ, అసిస్టెంట్ కమాండెంట్ ట్రైనింగ్ టి.నాగశ్రీనివాస్, ఆర్ఐ కె.నరసింహారావు, ఆర్ఐ జల్లు శ్రీనివాసరావు, సిఐలు కాశి విశ్వనాథం, ఆర్.సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎస్‌పి నరసింహకిశోర్

గ్రావెల్ తవ్వకాలపై తనిఖీలు

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని రంపఎర్రంపాలెం, గంగంపాలెం గ్రామాల్లో గ్రావెల్ తవ్వకాలు జరిగే ప్రాంతాల్లో జిల్లా గనులు, రాజమహేంద్రవరం భూగర్భ శాఖ అధికారి డి.ఫణిభూషణ్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సమయంలో రంపఎర్రంపాలెం గ్రామం సర్వే నెం.471లో బి.అర్జునుడుకు చెందిన భూమిలో, అలాగే గంగంపాలెం గ్రామం సర్వే నెం.96/2లో కనిశెట్టి అచ్చియమ్మకు చెందిన భూమిలో అనుమతి లేకుండా అక్రమంగా గ్రావెల్ త్రవ్వకాలు జరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా తవ్వకాలకు వినియోగిస్తున్న రెండు పొక్లెయినర్లను సీజ్ చేసి గ్రామ రెవెన్యూ అధికారులకు అప్పగించారు. అక్రమ రవాణా చేస్తున్న లారీని గోకవరం పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. రంపఎర్రంపాలెం గ్రామం సర్వే నెం.471లో 1104 క్యూబిక్ మీటర్లు, గంగంపాలెం గ్రామం సర్వే నెం.96/2లో 5769 క్యూబిక్ మీటర్ల మేర గ్రావెల్ అక్రమంగా త్రవ్వినట్లు నిర్ధారించారు. దీనిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీల్లో గనుల శాఖ సర్వేయర్ పి.శ్రీనివాస్, స్థానిక రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులతో మాట్లాడుతున్న బృందం సభ్యులు

పల్స్ పోలియో పరిశీలన

ప్రజాశక్తి-నల్లజర్ల

దేశవ్యాప్తంగా జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమ పనితీరు పరిశీలనకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధులు సోమవారం నల్లజర్లలో పర్యటించారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ల లోపు వయస్సున్న పిల్లలందరికీ పోలియో సోకకుండా వేస్తున్న పోలియో చుక్కలు కార్యక్రమం నల్లజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎలా జరిగిందో తెలుసుకునేందుకు వారు వచ్చారు. నల్లజర్ల, ప్రకాశరావుపాలెం గ్రామాల్లో పర్యటించారు. ఐదేళ్ల లోపు పిల్లలున్న కుటుంబాలను సందర్శించి వ్యాక్సినేషన్‌పై ఆరా తీశారు. ప్రకాశరావుపాలెంలో ఇందిరమ్మ కాలనీ, రామాలయం ప్రాంతాల్లోను, నల్లజర్లలో అంబేద్కర్ కాలనీ, బ్యాంక్ రోడ్‌లో ఇంటింటికీ వెళ్లి పోలియో వ్యాక్సిన్ జరిగిన తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బందితో సైతం మాట్లాడారు. ఇప్పటివరకు 98.77 శాతం పల్స్ పోలియోను నిర్వహించామని, మంగళవారం నాటికి నూరుశాతం పూర్తి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూహెచ్ఒ ప్రతినిధి డాక్టర్ ఎం.ఫణి, నల్లజర్ల ప్రభుత్వాసుపత్రి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ తెల్లం గంగాధరరావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నేమాని వేంకటశాస్త్రి, వైద్య ఉద్యోగుల సంఘ నాయకులు జివివి.ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

పరిశోధనలపై ఆసక్తిని పెంపొందించాలి

జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ వై.మేఘస్వరూప్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం సిటీ

విదార్థి దశలోనే పిల్లలకు పరిశోధనల పట్ల ఆశక్తిని పెంపొందించాలని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘస్వరూప్ అన్నారు. బాలాజీపేట సమీపంలోని శ్రీ సత్యసాయి గురుకులం పాఠశాలలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తాను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే తనకు చదువు చెప్పిన గురువులే కారణమన్నారు. వారి కృషితోనే జ్ఞాన స్వరూపులుగా, సామాజిక భాధ్యతలు గల వ్యక్తులుగా ఎదగలమన్నారు. పాఠశాలల స్థాయి నుంచి విద్యార్థులు పరిశోధకులుగా ఎదగడానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ప్రపంచంలోనే యువత ఎక్కువగా మన దేశంలోనే ఉందన్నారు. విద్యార్థులకు అగ్రికల్చర్ పరిశోధనలపై ఆశక్తి కనబర్చేలా చూడాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నూతన ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలన్నారు. నిత్య విద్యార్థిగా ముందుకు సాగాలన్నారు. నేడు దేశంలో ఆహార పంటలు రసాయనాలతో కలుషితమవుతున్నాయన్నారు. వ్యవసాయ రంగంలో ఆర్గానిక్ పంటలను పెంచుకోవాలన్నారు. పరిశుభ్రత, క్రమ శిక్షణతోనే ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి కంది వాసుదేవరావు మాట్లాడుతూ జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి 230 ప్రాజెక్టులు వచ్చాయన్నారు. వీటిలో 11 పాఠశాలలు రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యాయన్నారు. ఉత్తమ ప్రధర్శన నిలిచిన ప్రాజెక్టులకు ఆయన బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి గురుకుల పాఠశాల కరస్పాండెంట్ శ్యామ్‌సుందర్, ప్రిన్సిపల్ గురయ్య, కొవ్వూరు డివిజన్ డివైఇవై బి.దిలీప్‌కుమార్, సైన్స్ ఆఫీసర్ జివిఎస్ఎస్.నెహ్రూ, వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్ అందిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘస్వరూప్

బాల్యవివాహ రహిత జిల్లాగా మారుద్దాం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

బాల్ వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శాటిలైట్ సిటీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎసిడిపిఒ టి.కనకవల్లి మాట్లాడారు. బాల్య వివాహ నిషేధ చట్టం-2006 ప్రకారం అమ్మాయికి 18, అబ్బాయికి 21 ఏళ్ల నిండకుండా చేస్తే అది బాల్య వివాహం అవుతుందన్నారు. ఇలాంటి వివహాలకు సహకరించినా, ప్రయత్నించినా రెండేళ్ల జైలు, రూ.లక్ష జరిమానా లేదా రెండూ విధిస్తారన్నారు. విద్యార్థులు ఎవరైనా బాల్య వివాహన్ని ఎదురకోవాల్సిన పరిస్థితి వస్తే తల్లిదండ్రులకు కూడా కచ్చితంగా చెప్పాలన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం, ప్రొటెక్షన్ ఆఫీసర్ జి.క్రాంతిలాల్ బాలల హక్కులను వివరించారు. బాల్యవివాహాలను అడ్డుకునేందుకు చైల్డ్ హెల్ప్ లైన్ -1098, పోలీస్-100 మరియు 112 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎస్‌కెజి బేగంబాల్య వివాహ నిషేధ చట్టం-2006, పోక్సో చట్టం-2012 వంటివాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఎల్ఎస్ఎపిఎల్‌వి ఎం.వసంతరావు, హెచ్ఎం జెబిఎస్.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎసిడిపిఒ కనకవల్లి



ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.

ఉండ్రాజవరం : గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ గణిత దినోత్సవాన్ని మండలంలోని పలు పాఠశాలల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. మోర్త, కాల్దరి, ఉండ్రాజవరం తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. కాల్దరి నెంబర్-3 పాఠశాలలో ఉపాధ్యాయిని పి.కుసుమ గణిత బోధనోపకరణాలను తయారు చేసి ప్రదర్శించారు.

తాళ్లపూడి : ప్రతి విద్యార్థి గణితంపై దృష్టి సారించి గణిత శాస్త్రంలో గుర్తింపు తెచ్చుకోవాలని పైడిమెట్ట ఎంపిబిపి పాఠశాల హెచ్ఎం దున్నా దుర్గారావు విద్యార్థులకు సూచించారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయన జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. తాళ్లపూడిలోని అక్షర సిద్ధి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో హెచ్ఎం అడ్డాల డేవిడ్‌రాజు గణిత శాస్త్ర మెలకువలను విద్యార్థులకు వివరించారు.

చాగల్లు : శ్రీరాజరాజేశ్వరి విద్యాలయంలో చాగల్లు, నేలటూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. రామానుజన్ జీవిత చరిత్రను విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వి.రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీతానగరం : చినకొండేపూడి ఆర్యే టెక్నో స్కూల్ ప్రాంగణంలో సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు 150 గణిత ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కె.ప్రసన్నరెడ్డి, ప్రిన్సిపల్ వి.వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

గోపాలపురం : ప్రతి విద్యార్థి గణితం పట్ల ఆసక్తి కలిగి ఉండాలని హెచ్ఎం పి.వెంకటకనకపద్మావతి విద్యార్థులకు సూచించారు. సోమవారం స్థానిక జడ్‌పిహెచ్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గణిత దినోత్సవం విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు చాపల రామారావు, భరణి, దాసరి రాజు, అబ్దుల్ ఖాదర్, ఉపాధ్యాయులు, సిఆర్‌పి కొయ్య నాగరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

నల్లజర్ల : స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో హెచ్ఎం కోమలి చిత్ర అధ్యక్షతన రామానుజన్ జయంతిని వహించారు విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, క్విజ్, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు సత్యనారాయణలు, సుధీర్, శ్యామల రాణి, సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరంలో రామానుజన్‌పై మాట్లాడుతున్న విద్యార్థిని

ఎపి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా అమర్‌జహాబేగ్

ప్రజాశక్తి - కొవ్వూరు

కాంగ్రెస్ మహిళా విభాగం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలిగా కొవ్వూరు మండలం కాపవరం గ్రామానికి చెందిన అమర్జహ బేగ్‌మహద్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం అధిష్టానం నుంచి ఉత్తర్వులు అందాయని ఆమె తెలిపారు. ప్రస్తుతం ఆమె ఎఐసిసి సభ్యురాలిగా కొనసాగుతున్నారు. గతంలో సర్పంచిగా పని చేశారు. తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు కాంగ్రెస్ అధిష్టానానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఆలిండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలాంబ. ఎపి పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకి, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గేకి, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. ఆమె భర్త ఎమ్‌డి ఫసి ఉల్లాబేగ్ కొవ్వూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్‌గా పని చేస్తున్నారు. గతంలో ఆమె మావయ్య ఎమ్‌డి రఫీఉల్లాబేగ్ డిసిసి అధ్యక్షునిగా పని చేశారు.

'చలో విశాఖ' జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - చాగల్లు

సిఐటియు జాతీయ మహాసభ నేపథ్యంలో 'చలో విశాఖ'ను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కన్వీనర్ గారపాటి వెంకటసుబ్బారావు పిలుపునిచ్చారు. వెంకట సుబ్బారావు, రైతు సంఘం మండల నాయకుడు కంకటాల బుద్ధుడు ఆధ్వర్యంలో సోమవారం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. జనవరి 4న విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు జయప్రదం చేయాలని ఆయన కోరారు.

స్వామిప్రసాద్‌కు సాహితీ గోదావరి పురస్కారం

కడియం : మండలంలోని చైతన్య నగర్ జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయుడు అభ్యుదయ రచయిత గండి స్వామిప్రసాద్‌కు సాహితీ గోదావరి పురస్కారం దక్కింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, విటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ, విశ్వ సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కందుకూరి స్మృతి పదం కార్యక్రమం ఆదివారం రాత్రి జరిగింది. రాజానగరం ఎంఎల్‌ఎ బత్తుల బలరామకృష్ణ, విశ్వ సాహితీ కళావేదిక చైర్ పర్సన్ కొల్లి రమావతి, విటి.కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ పివిబి.సంజీవరావు చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. తెలుగు సాహిత్యంలో చేస్తున్న సేవలకు ఈ పురస్కారం లభించినట్లు స్వామి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా స్వామి ప్రసాద్‌కు సర్పంచ్ అన్నందేవుల చంటి, స్థానిక నాయకులు, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

పంచాయతీ ఆదాయ వనరుల పెంపుపై శిక్షణ

ప్రజాశక్తి - కొవ్వూరు

పంచాయతీ ఆదాయ వనరులను పెంచడంపై దృష్టి పెట్టాలని ఎంపిడిఒ టిబివి.రమణ సూచించారు. కొవ్వూరు మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, విఆర్‌ఒలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. గ్రామ పంచాయితీలో ఉన్న వనరులను వినియోగించుకుని సొంత ఆదాయ వనరులు పెంపునకు సాంకేతకు వ్యూహాలు గురించి అవగాహన కల్పించారు. తహశీల్దార్ ఎం.దుర్గప్రసాద్, డిప్యూటీ ఎంపిడిఒ బివిఎస్ఎస్.ప్రభాకరరావు, డిప్యూటీ ఎంపిడిఒ ముత్యం పాల్గొన్నారు.

గోపాలపురం : అధికారులు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని ఎంపిడిఒ జి.రాజమనోహర్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, విఆర్‌ఒలకు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు, విలేజ్ సర్వేయర్లకు, డిజిటల్ అసిస్టెంట్లకు పంచాయతీల్లో సొంత ఆదాయ వనరుల పెంపునకు సాంకేతిక వ్యూహాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ ఆర్.సుజాత, ఎఒ కెఎం. మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ అసిస్టెంట్ మృతికి సంతాపం

పెరవలి : మండలం ఖండవల్లి గ్రామపంచాయతీలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎమ్‌డి.మహబూబ్ ఆలీ సోమవారం మృతి చెందారు. ఆయన మృతికి పలువురు సంతాపం తెలిపారు. ఆయన స్వగ్రామం పెనుగొండ మండలం ములపర్రు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన మృతికి ఎంపిడిఒ కెయుఆర్ఎల్.పద్మజ, పంచాయతీ కార్యదర్శి చక్రవర్తి, సొసైటీ అధ్యక్షులు భూపతిరాజు రవివర్మ, సర్పంచ్ పులిదిండి నాగరాజు, టిడిపి మండల అధ్యక్షుడు అతికాల శ్రీను సంతాపం తెలిపారు

ఎంఎల్‌సి కారును ఢీకొట్టిన బైక్

ప్రజాశక్తి - మామిడికుదురు

స్థానిక జాతీయ రహదారిలో మామిడికుదురు క్రాసింగ్ వద్ద సోమవారం ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్ ప్రయాణిస్తున్న కారును ద్విచక్రవాహనదారుడు ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనదారుడు గాయాలపాలయ్యాడు. కారులో ఉన్న ఎంఎల్‌సి రాజశేఖర్ 108కి ఫోన్ చేసి అతనని ఒక ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి సంబంధించి ఎటువంటి ఫిర్యాదు రాలేదని నగరం ఎస్ఐ చైతన్యకుమార్ తెలిపారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

ప్రజాశక్తి - అనపర్తి

చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తుందని ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అస్తవ్యస్తంగా తయారైన రోడ్లను అభివృద్ధి చేసి యథాస్థితికి తీసుకొచ్చేందుకు పనిచేస్తున్నామన్నారు. అనపర్తి-బిక్కవోలు కెనాల్ రోడ్ మరమ్మత్తు పనులను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజమండ్రి - కాకినాడ కెనాల్ రోడ్‌లో భాగంగా అనపర్తి నియోజకవర్గ పరిధిలో బిక్కవోలు నుంచి అనపర్తి వరకు అభివృద్ధి కోసం రూ.7.10 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. 15ఏళ్లుగా ఈ రోడ్డు దుర్భరంగా మారిందన్నారు. వైసిపి సర్కారు పట్టించుకోకపోవడంతో కనీసం మరమ్మత్తులకు కూడా నోచుకోలేదన్నారు. పిపిపి మోడల్‌లో ఈ రహదారిని అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే ప్రతిపాదన చేశామన్నారు. దీని కోసం రూ.650 కోట్లు అవసరమవుతాయన్నారు. అప్పటిలోగా మరమ్మతులను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమేశ్వరస్వామి ఆలయంలో ప్రముఖుల పూజలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని వేలివెన్నులోని సోమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం పలువురు ప్రముఖులు పూజలు నిర్వహించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర అడిషనల్ ఎస్‌పి తేజ్‌రామ్‌పటేల్, ఛత్తీస్‌గఢ్ సిఎం సెక్యూరిటీ విభాగంలో విధులు నిర్వర్తించే ఎఎస్‌పి తదితరులు ఆయన వెంట ఉన్నారని ఆలయ అర్చకులు ఎస్.సీతారామచంద్రమూర్తి తెలిపారు. అలాగే రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో తాడిపర్రు సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు, నాయకులు కృష్ణ, సాహుజీ, శివకాంత్, ఎస్.వెంకటరత్నం, వి.శ్రీనివాసచౌదరి తదితరులు పాల్గొన్నారు.

స్థానికులు హతమార్చిన రక్తపింజరి

రక్త పింజరి హతం

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మెయిన్ బజార్లో ఉన్న మేకల చెరువులో సోమవారం స్థానికులు రక్త పింజరి పామును చూసి భయాందోళన చెందారు. ఒడ్డుకు చేరుకున్న పామును హతమార్చారు. చెరువులో వేసవిలో కోళ్ల పెంట లాంటివి కలుపుతున్నారని, దీని వల్ల పాములు చేరుతున్నాయని స్థానికులు తెలిపారు. వ్యర్థాలు కలుపకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

స్కూల్ గేమ్స్‌లో దుద్దుకూరు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -దేవరపల్లి

రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌లో దుద్దుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ నెల 16, 17, 18 తేదీల్లో నెల్లూరులో నిర్వహించిన అండర్-14 స్కూల్ గేమ్స్ వాలీబాల్ పోటీల్లో ఎం.వెన్నెల, జె.భూమిక, బి.ఆకాష్‌బాబు, పి.భానుతేజ ప్రతిభ కనబర్చారు. పి.భానుతేజ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ నెల 19, 20 తేదీల్లో బాపట్లలో జరిగిన అండర్-14 బాలికల బీచ్ వాలీబాల్ పోటీల్లో జె.భూమిక, అండర్-17 విభాగంలో మల్లిపూడి చందు ప్రతిభ కనబర్చారు. చందు జనవరి రెండో వారంలో గోవాలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. పీడీలు ఎవిఆర్‌కె. రామకుమార్, నసీమా బేగం, విజేతలను హెచ్ఎం వీర్రాజు, సిబ్బంది, గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు అభినందించారు.

'బాలిన' కుటుంబానికి జనసేన ఆర్థిక సాయం

ప్రజాశక్తి-నల్లజర్ల

దూబచర్ల పంచాయతీలో 30 ఏళ్లుగా ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తూ ఇటీవల మృతి చెందిన బాలిన హనుమంతరావు కుటుంబానికి జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు పార్టీ తరుపున రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. జనసేన పార్టీ పేదలకు ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. హనుమంతరావు కుటుంబానికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శివకాల సురేష్, నల్లజర్ల సొసైటీ డైరెక్టర్ గుడిసె శివకృష్ణ, ఐటి కో-ఆర్డినేటర్ ఉప.సత్యశరత్, నల్లజర్ల మండల ప్రధాన కార్యదర్శి కటారి సాయితేజ, దూబచర్ల జనసేన సీనియర్ నాయకులు పూరెళ్ల సత్యనారాయణ, మండల కార్యదర్శి మైనం రాంప్రసాద్, నాయకులు రేలంగి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అబాకస్‌లో శ్రీరాజరాజేశ్వరి విద్యార్థికి ద్వితీయ స్థానం

ప్రజాశక్తి - చాగల్లు

విశ్వం టెక్నికల్ ఎడ్యుకేషన్ స్కిల్ డెవలప్‌మెంట్ వారు కాతేరులోని శ్రీ సద్గురు స్కూల్లో నిర్వహించిన అబాకస్ జోనల్ లెవెల్ పోటీల్లో శ్రీ రాజరాజేశ్వరి విద్యాలయానికి చెందిన నాలుగో తరగతి విద్యార్థిని రాచూరి లాస్యశ్రీవల్లి రెండో ర్యాంకు సాధించిందని కరస్పాండెంట్ రామారావు తెలిపారు. విద్యార్థినిని యాజమాన్యంతో పాటూ ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

పిజిఆర్ఎస్‌కు 240 అర్జీలు : జెసి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ప్రజల నుంచి 240 అర్జీలు స్వీకరించామని జెసి వై.మేఘస్వరూప్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్థిక సంబంధిత ఫిర్యాదుల పరిష్కారంలో కొంత ఆలస్యం జరిగినా సహించొచ్చని, ఆర్థికేతర అర్జీలను మాత్రం తప్పని సరిగా గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్, ఎపిఇపిడిసిఎల్, రెవెన్యూ, సర్వే, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, రిజిస్ట్రేషన్, ఆర్‌డబ్ల్యుఎస్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్, పబ్లిక్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్, ఐసిడిఎస్ శాఖల్లో గడువును మించి పెండింగ్‌లో ఉన్న అర్జీలపై ఆరా తీశారు. అన్ని అర్జీలను త్వరితగతిన పూర్తి చేయాలని మేఘా స్వరూప్ స్పష్టం చేశారు. ఎండార్స్‌మెంట్‌ను స్పష్టంగా, సరైన విధంగా ఇవ్వాలని, సమస్యను పూర్తిగా అధ్యయనం చేసి క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల హెచ్‌ఒడిలు ప్రత్యేక దృష్టి సారించినప్పుడే గ్రీవెన్స్‌లకు నాణ్యమైన, సమర్థవంతమైన పరిష్కారం సాధ్యమవుతుందన్నారు.

కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌కు 240 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇందులో రెవెన్యూ శాఖకు 106, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 68, హోమ్ శాఖకు 16, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖకు 9, మహిళలు, పిల్లలు, వికలాంగులు, సీనియర్ సిటిజన్ల శాఖకు 5, పరిశ్రమలు, వాణిజ్యం, వ్యవసాయం,సహకారం, మానవ వనరులు శాఖలకు తలో 3 చొప్పున, ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమం, హౌసింగ్, వినియోగదారుల వ్యవహారాలు, పౌర సరఫరాల శాఖలకు తలో 2 చొప్పున, శక్తి శాఖకు 1 దరఖాస్తు అందినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ టి.సీతారామమూర్తి, ఎస్‌డిసి కె.భాస్కర్‌రెడ్డి, వి.భాగ్యవతి, సిపిఒ ఎల్.అప్పలకొండ, డిఎస్‌పి విద్య, డిడిఒ వి.శాంతామణి, డిఎస్ఒ వి.పార్వతి, డిపిఆర్ఒ కె.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

నాణ్యతగా అర్జీల పరిష్కారం : కమిషనర్

రాజమహేంద్రవరం సిటీ : అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని కమిషనర్ రాహుల్‌మీనా అధికారులకు సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం నిర్వహించారు. 25 అర్జీలను ఆయన స్వీకరించారు. ఇంజినీరింగ్‌కి సంబంధించి 8, రెవెన్యూకి సంబంధించి ఒకటి, టౌన్ ప్లానింగ్‌కి సంబంధించి 6, పబ్లిక్ హెల్త్‌కి సంబంధించి 2, వార్డు సచివాలయాలకు సంబంధించి 5, మెప్మాకు సంబంధించి ఒకటి, పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి రెండు ఉన్నాయి. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ఎస్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుగుతున్నందున అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వినతులను పరిష్కరించాలని సూచించారు. సమస్యలపై వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అర్జీలు పునరావృతం కారాదని స్పష్టం చేశారు. అనంతరం వార్డు సచివాలయ సిబ్బందితో టెలీ కానారేన్స్ నిర్వహించారు. నగరంలో పలుచోట్ల కేబుల్ వైర్లు కిందకి వేలాడుతూ ప్రమాదకరంగా మారాయని, వాహనదారులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా సంబంధిత కేబుల్ యజమానులతో సరిచేయించాలని సూచించారు. అలాగే భవన నిర్మాణ సామాగ్రిని రోడ్లపై ఉంచకుండా యజమానులతో మాట్లాడాలన్నారు. నగర ప్రజలు తమ సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన పురమిత్ర యాప్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ పివి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, సెక్రటరీ జి.శైలజవల్లి, ఇన్‌ఛార్జి ఎస్ఇ రీటా, ఎంహెచ్ఒ వినూత్న, డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు, రెవెన్యూ అధికారి సిహెచ్.శ్రీనివాసరావు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కరాటేలో డ్రీమ్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ధవళేశ్వరం డ్రీమ్స్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. ఆదివారం కాకినాడ జిల్లా సామర్లకోట సూర్య డిఎన్ఆర్ కన్వెన్షన్‌లో జరిగిన నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్-2025లో డ్రీమ్స్ విద్యార్థులు 14 బంగారు పతకాలు, ఐదు రజిత పతకాలతో పాటు బెస్ట్ స్కూల్ పెర్ఫార్మెన్స్ అవార్డును సాధించారు. కట్టా విభాగంలో పొత్తూరి సత్య మహేంద్ర వర్మ, పనసా రేష్మ నాయుడు, కామిరెడ్డి లిఖిత, దంగేటి మధుసత్యశ్రీ, సమనసి ఆదిచర్చిత, ఉండపల్లి దేవిసరయు, పుల్లెల లాస్యప్రియ, తంపర చందన దీపిక, టేకుమూడి శర్వాణి, కడిపి దుర్గా సత్యసాయి ప్రసాద్, కాత్రు విజయ్, భోగి రెడ్డి వెంకటరమణ, ఉర్రింకల మోహన్ సాయి, కాజులూటి దరహాస్ మొదటి స్థానాన్ని సాధించి బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. చితిరాల కార్తీక, మంగళపూడి నెహల్ సాయి, గొల్లపల్లి చరణ్ తేజ, మంగళగిరి మోహన్ సాయి, శిగ నాగచైతన్య ద్వితీయ స్థానాలను కైవసం చేసుకుని రజత పతకాలను సాధించారు. అన్ని విభాగాల్లోనూ డ్రీమ్స్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపడంతో డ్రీమ్స్ స్కూల్‌కు బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డును ప్రదానం చేశారు. జాతీయస్థాయి కరాటే పోటీల్లో విజయకేతనం ఎగురవేసిన విద్యార్థులను వారికి శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ కె.జానకిరాముడును డ్రీమ్స్ విద్యాసంస్థల చైర్మన్ అంగర రమేష్ అభినందించారు.

పతకాలతో డ్రీమ్స్ విద్యార్థులు

నిర్దిష్టమైన యాక్షన్ ప్లాన్ అవసరం

పుష్కర ఏర్పాట్ల సన్నాహక సమీక్షలో కమిషనర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

రానున్న గోదావరి పుష్కరాలను సమర్థంగా నిర్వహించడానికి అన్ని శాఖలు నిర్దిష్టమైన యాక్షన్ ప్లాన్‌తో ముందుకు రావాలని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో జెసి వై.మేఘస్వరూప్‌తో కలిసి అన్ని శాఖల అధికారులతో ముందస్తు ఏర్పాట్లపై నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. గోదావరి పుష్కరాల సన్నాహక ఏర్పాట్లకు సంబంధించి 10 రోజుల్లోగా అన్ని శాఖల అధికారులు తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. యాక్షన్ ప్లాన్ స్పష్టంగా ఉంటే ఆచరణ మరింత సులభతరం అవుతుందన్నారు. ప్రతీ పనిని పోర్టల్‌లో అప్ లోడ్ చేయాలన్నారు. వీటిపై ముఖ్యమంత్రి స్థాయిలో రెగ్యులర్ మానిటరింగ్ ఉంటుందన్నారు. కనుక ఘాట్ల విస్తరణ, రహదారుల విస్తరణ, జంక్షన్ల అభివృద్ధి, రవాణా సౌకర్యాలు, శానిటేషన్, నీటి సరఫరా, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై వివరణాత్మక డిపిఆర్‌లను సిద్ధం చేసి పంపాలన్నారు. ముఖ్యంగా ఏపే తేదీల్లో అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందో ఆయా తేదీల్లో డిజాస్టర్ మేనేజ్ మెంట్ ప్రొటోకాల్స్‌కు అనుగుణంగా క్రౌడ్ మేనేజ్ మెంట్‌కు తగిన ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. పుష్కరాలను విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని వ్యవహరించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డిఒ ఆర్.కృష్ణనాయక్, అడిషనల్ కమిషనర్ పివి.రామలింగేశ్వర్, కొవ్వూరు ఆర్‌డిఒ రాణిసుస్మిత, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

జిల్లా యంత్రాంగం, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆర్ట్స్ కళాశాల సమీపంలోని ప్రైవేటు సమావేశ మందిరంలో సెమీ క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి కలెక్టర్, జెసి వై.మేఘస్వరూప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, క్షమ, త్యాగం వంటి మానవీయ విలువలను గుర్తు చేస్తుందన్నారు. క్రీస్తు బోధనలు సామాజిక సమైక్యతకు, నైతిక విలువలకు పునాదిగా నిలుస్తాయన్నారు. ఇటువంటి పండుగలు సామరస్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. సభాధ్యక్షులు ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలు, వర్గాలకు సమాన గౌరవంతో పండుగలను అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి సోము వీర్రాజు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ కె.ప్రతాప్‌సిన్హా, జిల్లా మైనార్టీస్ సంక్షేమ శాఖాధికారి మెల్లిమి సునీల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ కేక్‌ను కట్ చేస్తున్న జెసి, ఎంఎల్ఎ, రుడా చైర్మన్ తదితరులు

చేతులెత్తేసిన అధికారులు... స్పందించిన రైతులు

ప్రజాశక్తి - కడియం

రహదారి మృత్యు కూపంగామారి, ప్రాణాలు కోల్పోతున్న స్పందించని అధికారులు, ప్రజాప్రతినిధులు తీరుతో విసుగెత్తిన రైతులు సమస్యను తామే పరిస్కరించుకున్నారు. వివరాల లోనికి వెళ్తే... మండలంలోని దుళ్ల-మడికి రహదారి పెద్ద గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. దీనితో వాహనదారులు, ప్రయాణికులు , రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ప్రతీ రోజు ఆటోల్లో ప్రయాణించే నర్సరీ కూలీలు తీవ్ర భయాందోళనలు చెందారు. రాత్ర వేళల్లో ఈ రోడ్డు గుండా ప్రయాణం అంటేనే బెంబేలెత్తే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ రోడ్డుపై జరిగిన ప్రమాదాల్లో పలువురు క్షతగాత్రులుగా మారిన ఘటనలు కోకొల్లలు. సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కనీసం స్పందించిన పాపాన పోలేదని స్థానికులు తెలిపారు. దీంతో స్థానిక రైతులు, ప్రజలు నర్సరీ అసోసియేషన్‌ను సంప్రదించారు. స్పందించిన అసోసియేషన్ అధ్యక్షులు రత్నం అయ్యప్ప ఆధ్వర్యంలో తాత్కాలికంగా రోడ్డుకు మరమ్మతులు చేయించి కొంతమేర ఉపశమనం కలిగించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణం రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని వారు కోరుతున్నారు.

మరమ్మతులకు ముందు

మరమ్మతుల తర్వాత

ఆశ్రయ ఫౌండేషన్‌కు మాంటిస్సోరి విద్యార్థుల సాయం

ప్రజాశక్తి - తాళ్లపూడి

ఇతరులకు అన్ని సమయాల్లోనూ సహకారాలు అందించాలనే ఆలోచనతో తమ పాఠశాలలోని విద్యార్థులకు సమాజ సేవాదృక్పథాన్ని అలవాటు చేస్తున్నామని తాళ్లపూడిలోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ వ్యవస్థాపక కరస్పాండెంట్ వివి.అనీష్ తెలిపారు. కొవ్వూరులోని ఆశ్రయ ఫౌండేషన్‌లోని కేన్సర్ బాధితులను ఆదుకునేందుకు మాంటిస్సోరి విద్యార్థులు, యాజమాన్యం రూ.1.05 లక్షల ఆర్థిక సాయాన్ని ఫౌండేషన్ నిర్వాహకులు విజయ్‌కుమార్, పల్లవిలకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అనీష్, ఫౌండేషన్ నిర్వాహకులు ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేతన ఒప్పందం కోసం ధర్నా

ప్రజాశక్తి-కాకినాడ

సహకార ఉద్యోగ సంఘాల జెఎసి ఆధ్వర్యంలో డిసిసిబి బ్యాంకు వద్ద సోమవారం సహకార ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. అనంతరం సిఇఒ పి.ప్రవీణ్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కోశాధికారి పెంకే సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు ఆదినారాయణ మాట్లాడుతూ ఐదేళ్లకు ఒకసారి వేతన ఒప్పందం జరగాల్సింది పోయి 2019లో ఉద్యోగ సంఘాలతో జరిగిన వేతన ఒప్పందం మేరకు జిఒ నెంబర్ 36ని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. లాభాలతో ముడి పెట్టకుండా హెచ్ఆర్ పాలసీ అందరికీ అమలు చేయాలని లేని పక్షంలో ఈనెల 29న నిర్వహించే చలో విజయవాడ అనంతరం దీర్ఘకాలిక సమ్మెకు సిద్ధపడతామని హెచ్చరించారు. ఎన్‌పిఎ పేరుతో ఉద్యోగులను తొలగించే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. 2019లో చేరిన ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం సర్వీస్ ఆధారంగా గ్రాడ్యుటీ చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దువ్వ శేషబాబ్జి, చెక్కల రాజ్‌కుమార్, సహకార ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నరసరాజు, జిల్లా కోశాధికారి జి.అప్పలరాజు, అగ్రహారం రెడ్డి, చంటిబాబు, కోలంకి రాము, డి.సుబ్బారావు, గోవిందరెడ్డి, చిట్టియ్య, వొమ్మంగి గణేష్ పాల్గొన్నారు.

పాఠశాలకు గ్రైండర్, మిక్సీ వితరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

సామాజిక బాధ్యతలో భాగంగా గిరిజన విద్యార్థుల సంక్షేమానికి సహకరించడం ప్రతి ప్రభుత్వ అధికారి కర్తవ్యమని హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాతి బుజ్జి అన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థుల అవసరాలను గుర్తించి, రూ.12వేల విలువ చేసే గ్రైండర్, మిక్సీని సోమవారం ఆమె విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మాట్లడారు. ముస్తాబు కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. పరిశుభ్రత ఉంటేనే ఆరోగ్యం ఉంటుందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థినులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమయాన్ని వృథా చేయకుండా చదువుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆమెను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ విద్యాధికారి కెఎన్. జ్యోతి, హెచ్ఎం ఇందిరాప్రియదర్శిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - చాగల్లు

విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు చాగల్లు మండలం సబ్ స్టేషన్ పరిధిలో చాగల్లు, నేలటూరు, మీనా నగరం గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరయం ఏర్పడుతుందని మండల విద్యుత్ శాఖ అధికారి ఎస్ త్రిమూర్తులు తెలిపారు. వ్యవసాయానికి ఉదయం నాలుగు గంటల నుండి 9 గంటల వరకు సరఫరా ఉంటుందని తెలిపారు

లారీ కార్మికులకు సిపిఎం మద్దతు

ప్రజాశక్తి - నిడదవోలు రూరల్

అధికారుల వేధింపులకు నిరసనగా విజ్జేశ్వరం, సీతంపేటకులకు చెందిన గట్టు సత్తెమ్మ లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ చేపట్టిన నిరసనకు సిపిఎం మద్దతు తెలిపింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జువ్వల రాంబాబు కార్మికుల శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానం పేరుతో పోలీస్, రెవెన్యూ, మైన్స్, విజిలెన్స్ అధికారులు ఇబ్బందులు పెడుతునాన్రి లారీల ఓనర్లు, డ్రైవర్లు ఆందోళన చెందుతున్నారన్నారు. తక్షణమే సమగ్ర పరిశీలన చేసి సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు. ఆయన వెంట కె.ఖాదర్‌బాబు, పి.లక్ష్మణరావు, శ్రీరంగం రాంబాబు తదితరులున్నారు

పలువురికి ఎంఎల్ఎ జ్యోతుల పరామర్శ

ప్రజాశక్తి-గోకవరం

పరామర్శిస్తున్న జ్యోతుల నెహ్రూ

గోకవరం మండలంలో పలువురిని జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ సోమవారం పరా మర్శించారు. కామరాజుపేటకు చెందిన పాస్టర్ పిల్లి వరప్రసాద్ తల్లి ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాన్ని ఎంఎల్ఎ పరావర్శించి సానుభూతి తెలిపారు. బావాజీపేట టిడిపి సీనియర్ నాయకులు గొంతెన రామకృష్ణ ఇటీవల ప్రమాదానికి గురయ్యారు. ఇటీవలే ఆసుపత్రి నుంచి తిరగి ఇంటికి వచ్చారు. ఆయన్ని ఎంఎల్ఎ పరామర్శించి ధైర్యం చెప్పారు. గోకవరం గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు చిటికల పాండు తల్లి ఇటీవల మృతి చెందారు. సోమవారం ఆమె పద్దకార్యానికి ఎంఎల్ఎ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము, మండల కన్వీనర్ పిల్లా చంటిబాబు, నియోజవర్గ అభివృద్ధి కమిటీ డైరెక్టర్, క్లస్టర్ ఇన్‌ఛార్జి కన్నబాబు, జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు బత్తుల సత్తిబాబు, మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్, సర్పంచ్ అడపా వెంకట్రావు, ఈది అశోక్ తదితరులు పాల్గొన్నారు.

NOTICE

Under the instructions of my client i.e., The Branch Manager, **TATA Capital Limited,** 1st Floor, Sri Deepthi Towers, Main Road, Kakinada - 533001, I hereby issue to the following notice to the public in General.

1. One Nakireddy Jiyyana, S/o. Nakireddy (Late) Surya Rao, Resident of J.Kothuru Village, Jaggampeta Mandal approached my client for availing loan on his properties covered by his Registered Settlement Deed Dt:23-06-2025 Vide Doc No.3368/2025 in the office of SRO Jaggampeta.

2. My client verified the documents and is willing to sanction loan to Nakireddy Jiyyana on his property covered by the above deed.

3. If anybody got any attachments, injunctions or objects for sanction of loan on the property covered under the above Registered Settlement Deed to Nakireddy Jiyyana, they may raise their objections and inform either to my client or the below mentioned address in writing within seven days from the date of this notice, failing which my client will treat the property as free hold and proceed further for sanction the loan.

VAKKALANKA SATYANARAYANA MURTY
Advocate, D.No.7-9-29, Sambamurthy Street, Ramaraopeta, KAKINADA. Cell: 9849012112

పేరు మార్పు

పెద్దాపురం 1వ వార్డు గుడివాడ నివాసి అడబాల వీరబాబు తెలియజేయునది ఏమనగా నేను పెద్దాపురం మండల కాండ్రకోట నివాసి పళ్ళ కృష్ణాజి (లేటు), పళ్ళ వరలక్ష్మిల కుమారుడు చినబాబును ది.17-12-2025న దత్తత చేసుకొన్నాను. నేను దత్తత చేసుకున్న కుమారుడి పేరు పళ్ళ చినబాబు అని ఆధార్ కార్డులో నమోదయి వున్నది. ఈ పేరును **అడబాల శరణ్ శివ కార్తిక్** గా గమనించ వలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అడబాల వీరబాబు
తండ్రి పద్మరాజు (లేటు) డోర్‌నెం.22-2-43,
రామాలయం వీధి పెద్దాపురం మండలం
గుడివాడ, సెల్.9701841418

IN THE COURT OF THE III Addl. DISTRICT JUDGE, KAKINADA
E.P.No.22/2021 in O.S.No.452/2015

Between:-
Vatsavayi Venkatapathi Raju ...**DHr/Plaintiff**
and
Bhupathiraju Venkata Satyana rayana Raju and Others ...**JDRs/Defendants**

JDR3. Bhupathiraju Siva Venkata Suryanarayana Raju, S/o.(late)Subba Raju, aged 50 years, Namavanipalem, Pallipalem Post, Kajuluru(M)
JDR4. Bhupathiraju Ramachandra Raju S/o.(late) Subba Raju, aged 48years, Namavanipalem, Pallipalem Post, Kajuluru(M)

పై నెంబరు అమలు గ్రంధములో 3వ మరియు 4వ JDR లు అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు సేల్ నోటీసులు పంపినన మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారుమీ హాజరు నిమిత్తం **ది.31-12-2025 సం॥రం** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **గం॥10.30 ని॥లకు** పై శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై అమలు గ్రంధము మీ పరోక్షమున తీర్మానించబడునని యిందు మూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం)
N.V.HAYAGRIVA RAO
Advocate, Kakinada
Cell.9849599091

IN THE COURT OF THE Vth ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KAKINADA
O.S.No.1084/2023

Between:-
Karri Veerababu and Others ...**Plaintiffs**
and
Karri Anjaneyulu and Others ...**Defendants**

To.Defendants:-
D7. Ratcha Prasanth S/o Posayya, aged 14years, Student,D.No.47-1-5/B, Kondababu Colony, Boat yard, Yetimoga, Kakinada.
D8. Ratcha August S/o.Posayya, Hindu 12years, Student, D.No.47-1-5/B, Kondababu Colony, Boat yard, Yetimoga, Kakinada.
D9. Ratcha John D/o. Posayya, Hindu, aged 11years, Student, D.No.47-1-5/B, Kondababu Colony, Boat yard, Yetimoga, Kakinada.

పై నెంబరు దావాలో7 to 9 ప్రతివాద్లు అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.07-01-2026 సం॥రం** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం)
బోయనపల్లి రాధాకృష్ణ
ఎ.అనిల్ కుమార్ రాజా
అడ్వకేట్స్, డోర్‌నెం.6-1-9, జవహర్ వీధి
కాకినాడ, సెల్. 9440323951

Notice Under Order 21 Rule 54 C.P.C
IN THE COURT OF THE Vth ADDL.JUNIOR CIVIL JUDGE,KAKINADA
E.P.No.214/2025,O.S.No.264/2023

Between:-
Nallamilli Srinivasa Reddy ...**Decree Holder**
And
Badugu Srinivasa Revanth ...**Judgement Debtor**

To.
Badugu Srinivasa Revanth, S/o.Badugu Suryanarayana, 27 years, R/o.D.No.7-70, Near Ambedkar Statue, Pratap Nagar, Seetharamapuram(V), H/o.Koringa, Tallarevu Mandal, Kakinada District.

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనరు/ డి.హెచ్.ఆర్. ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ రెస్పాండెంట్ /JDR అయిన మీరు నోటీసులు అందుకోకుండా కాలయాపన చేయుచూ త్రిప్పి పంపించి వేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం యీ ప్రకటన పూర్వకముగా తెలియజేయునది ఏమనగా మీరు **ది.5-1-2026వ సం॥రం॥** తేది ఉదయం **గం.10.30ని॥లకు** పై కోర్టువారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల సదరు పిటీషను మీ పరోక్షమందు తీర్మానించెదరని యిందు మూలముగా తెలియజేయడమైనది.

ఐ.రామకృష్ణ
కె.మాసరరావు,
అడ్వకేట్స్, కాకినాడ
సెల్.9848478108, 9440150615

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, రాజమహేంద్రవరం
I.P.No.41/2019

Between:-
దొడ్డ వెంకటేశ్వరరావు ...**పిటిషనర్**
R1. వానపల్లి రమేష్, తండ్రి బంగారయ్య, హిందువు, వయస్సు 47 సం॥లు, సెకండ్ ఫ్లోర్, శ్రీ విధ్యా రెసిడెన్సి, ఆళ్వార్ నగర్, లాలాచెరువు, రాజమహేంద్రవరం.
R2. ఒగ్గుశివ, తండ్రి రాము, హిందువు, వయస్సు 42 సం॥లు, డోర్‌నెం.11-106/1, రామాలయం వీధి, జి. మామిడాడ.
...**రెస్పాండెంట్స్**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, పైన చెప్పబడిన I.P.No.41/2019 వ్యాజ్యంలో రెస్పాండెంట్స్ ఇద్దరూ శ్రీ కోర్టువారు పంపిన నోటీసులు తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్న కారణంగా పబ్లికేషన్ ద్వారా నోటీసులుకై శ్రీ కోర్టు వారు అనుమతించారు. కావున పై నెంబరు వ్యాజ్యం ది.22-01-2026వ తేదికి వాయిదా ఉండి యున్నది. కావున సదరు **22-01-2026**వ తేదిన ఉదయం **10.30లకు** పై ఇరువురు స్వయంగా గాని అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై తమ వివరణ ఇచ్చుకోగలరు. లేనియెడల పై IP.గ్రంధమును శ్రీ కోర్టు వారు రెస్పాండెంట్స్ పరోక్షమున తీర్మానం చేయుదురు.

ఎ.అనంతశర్మ,
అడ్వకేట్
రాజమహేంద్రవరం రాజమహేంద్రవరం
22-12-2025 సెల్.9494962665

మహారాజశ్రీ 6వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు,రాజమహేంద్రవరం
FDP.No.4/2025 in OS.No.79/2024

Between:-
Gonaboina Srinu ...**Petitioner/Plaintiff**
And
1. Maddu Poleswara Rao,S/o. Venkata Lingam, Business, Hindu, aged 57years, D.No.7-101,Near Water Tank, Raghunadhapuram village, Rajanagaram Mandal,E.G.Dist.,
2. Maddu Genesh Prasad, S/o. Poleswara Rao, Business, Hindu, Ages34 years, D.No.7-101,Near Water Tank, Raghunadhapuram village, Rajanagaram Mandal,E.G.Dist.,
...**1,2 Respondents/Defendants**

పై నంబరు గ్రందంలో 1,2 రెస్పాండెంట్స్/ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 5-1-2026 సం॥రం తేదీ ఉదయం 10.30ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు పై గ్రందంలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు గ్రందంను మీకు పరోక్షముగా శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.

ఎ.కె.భాలసుందర్
రాజమండ్రి అడ్వకేట్,రాజమండ్రి
ది.22-12-2025 సెల్.9849189686

మహారాజశ్రీ 6వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం
O.S.No. 135/2025

Between:-
M/s Bank of Baroda Hukumpeta Branch. ...**Plaintiff**
and
D1. Sri Yendru Pallaya,S/o.Joga Rao, Aged about 51years, Occ.Agriculture R./o.D.No.22-11, VetlaPalem, Samarlakota Mandal, East Godavari, AndhraPradesh.
D2. Mrs Yendru Sujatha, W/o. Sri Yendru Pallaya Aged about 40years, Occ.Agriculture R./o.D.No.22-11, VetlaPalem, Samarlakota Mandal, East Godavari, AndhraPradesh.
...**1,2,Defendants**

పై నంబరు దావాలో 1,2 డిఫెండెంట్సు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది.24-12-2025 సం॥రం** తేదీ ఉదయం**10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం)
యం.శ్రీనివాస్
కర్రా హనుమంతరావు
కె.వి.ప్రసాద్
అడ్వకేట్స్, రాజమండ్రి